నిషేధిత పత్తి విత్తనాలు రవాణా.. ఇద్దరి అరెస్టు

సైబరాబాద్‌లో రూ. 30 లక్షల విలువజేసే సొత్తు స్వాధీనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ)/మేడ్చల్: నిషేధిత పత్తి విత్తనాలు రవాణా చేస్తున్న ఇద్దరిని సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 19.2 లక్షల విలువజేసే నిషేధిత పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లాకు చెందిన శివయ్య అలియాస్ సిద్దయ్య, సురేశ్ యాదవ్ గత కొన్నేండ్లుగా తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన బిజి-3 నకిలీ పత్తి విత్తనాలను అమాయక రైతులకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారు. వీరు తమ సొంత వాహనాల్లోనే వెళ్లి కర్ణాటక, తదితర ప్రాంతాల నుంచి నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి, తెలంగాణ రైతులకు విక్రయిస్తూ సొమ్ము చూసుకుంటున్నారు. ఈ క్రమంలో డ్రైవర్లు గడ్డం శ్రీకాంత్, నవీన్ కుమార్‌కు ట్రిప్పుకు రూ.5వేల చొప్పున చెల్లించి, కర్ణాటక

నుంచి నకిలీ పత్తి విత్తనాలను మంచిర్యాలకు తెప్పిస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా విత్తనాల బస్తాలపై ఉల్లిగడ్డల సంచులు వేసి రవాణా చేస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం తెల్లవారుజామున శామీర్‌పేటలోని రాజీవ్ హైవేపై నిఘా పెట్టి నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. ఈ దాడుల్లో రూ.19లక్షల విలువజేసే 1.2టన్నుల నిషేధిత బిజి-3 పత్తి విత్తనాల బస్తాలు, వాటిపై ఉన్న 1,560 కిలోల ఉల్లిగడ్డల సంచులు, రవాణాను ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన మొత్తం

సొత్తు విలువు దాదాపు రూ.30 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. డ్రైవర్లు గడ్డం శ్రీకాంత్, నవీన్‌కుమార్‌ను అరెస్టు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును శామీర్‌పేట పోలీసులకు అప్పగించారు.

ప్లాస్టిక్ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం

పహాడీషరీఫ్, ఏప్రిల్ 22 : బాలాపూర్‌లోని ఓ ప్లాస్టిక్ గోదాంలో సోమవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవించింది. ఇన్‌స్పెక్టర్ టి.భూపతిరెడ్డి, ఎస్సై యూసుఫ్ జానీ కథనం ప్రకారం.. కొత్తపేట గ్రామంలో మూడేండ్ల కిందట హాజీ బహెలాన్ ప్లాస్టిక్‌తో చిప్స్ తయారీ చేసే పరిశ్రమ ఏర్పాటు చేశాడు. ఈ పరిశ్రమకు ఎలాంటి అనుమతులు లేవు. సోమవారం ఉదయం కార్మికులు యంత్రాలు స్టార్ట్ చేయగా.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి, ఒక్కసారిగా మంటలొచ్చాయి. అక్కడ పనిచేసే కార్మికులు బాలాపూర్ పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారమిచ్చారు. అక్కడికి చేరుకున్న రెండు ఫైర్ ఇంజన్లు మంటలను ఆర్పివేశాయి. గోదాం యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు

ప్లాస్టిక్ గోదాంలో మంటలు

నిద్రిస్తున్న వ్యక్తులే టార్గెట్

దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్టు

అంబర్‌పేట, ఏప్రిల్ 22: రాత్రిపూట రోడ్డు పక్కన ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆటోలలో నిద్రిస్తున్న వ్యక్తులను టార్గెట్ చేసుకొని స్నాచింగ్, దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని నల్లకుంట పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఒక కత్తి, త్రిశూల్, బ్లేడ్, రెండు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లు, రూ.1600 నగదును స్వాధీనం చేసుకున్నారు. నల్లకుంట పీఎస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఓయూ ఏసీపీ జగన్, నల్లకుంట ఇన్‌స్పెక్టర్ బి.జగదీశ్వర్‌రావు, లాలాగూడ ఇన్‌స్పెక్టర్ రమేశ్‌గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. బోరబండ, ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన రమేశ్, వెంకటస్వామి, కార్తిక్‌గౌడ్ కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. చెడు అలవాట్లకు బానిసైన వీరు డబ్బు కోసం నేరాల బాట పట్టారు. ఇందుకు ప్లాన్ వేసుకున్నారు. రాత్రిపూట రోడ్డు పక్కన, ఫుట్‌పాత్‌పై, ఆటోలలో నిద్రిస్తున్న వ్యక్తులను టార్గెట్ చేస్తూ.. వారిని బెదిరించి వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, డబ్బులు, అవసరమైతే వారి వాహనాలను కూడా దొంగిలిస్తున్నారు. చోరీ సొత్తును విక్రయించగా వచ్చిన డబ్బుతో జీవితాన్ని సరదాగా గడపాలని ప్లాన్ వేసుకున్నారు. నందకుమార్ అనే వ్యక్తి ఈ నెల 13న రాత్రి మద్యం సేవించాడు. బైక్‌పై మెట్టుగూడ మెట్రోస్టేషన్ మీదుగా వెళ్తూ.. మత్తులో బైక్ నడిపించడం వీలుకాకపోవడంతో బస్టాపులో బైక్‌ను పార్కింగ్ చేశాడు. సెల్‌ఫోన్ జేబులో పెట్టుకొని అక్కడే పడుకున్నాడు. కొంత సమయం తర్వాత నిద్రలేచి చూడగా.. పార్కింగ్ చేసిన బైక్, జేబులోని సెల్‌ఫోన్ కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అలాగే, ఈ నెల 17న తెల్లవారుజామున రమావత్ రాజు నల్లకుంట మోడల్ రైతు చికెన్‌బజార్ వద్ద ఫుట్‌పాత్‌పై పడుకున్నాడు. ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి.. అతడిని కత్తితో బెదిరించారు. అతడి వద్ద నుంచి మొబైల్, రూ.3వేల నగదు దొంగిలించుకొని పారిపోయారు. అతడు నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఎస్సై కృష్ణ, క్రైమ్ సిబ్బందితో కలిసి బోరబండలో ఉంటున్న రమేశ్, వెంకటస్వామి, కార్తిక్‌గౌడ్‌ను పట్టుకున్నారు. నిందితులు ఎస్సార్‌నగర్, లాలాగూడ, నల్లకుంట, జీడిమెట్ల, కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇలాంటి దొంగతనాలకు పాల్పడ్డారని ఏసీపీ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు కృష్ణ, శ్రీనివాసరావు, రమాదేవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి రివార్డులు ఇవ్వనున్నట్లు ఏసీపీ జగన్ ప్రకటించారు.

వివరాలను వెల్లడిస్తున్న ఓయూ ఏసీపీ జగన్, ఇన్‌స్పెక్టర్లు బి.జగదీశ్వర్‌రావు, రమేశ్ గౌడ్ తదితరులు

రూ.5,50,290 నగదు సీజ్

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 22: సరైన పత్రాలు, ఆధారాలు లేకుండా వాహనంలో తరలిస్తున్న రూ.5,50,290 నగదును కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని బేగంపేట ప్రకాశ్‌నగర్‌కు చెందిన అజయ్‌కుమర్, ఖైరతాబాద్‌కు చెందిన జి.కృష్ణ, కూకట్‌పల్లి నివాసి, డ్రైవర్ ఎం.సాయికిరణ్, పంజాగుట్ట నివాసి పి.కుమారస్వామి కలిసి కారులో వెళ్తున్నారు. సోమవారం మధ్యాహ్నం కేపీహెచ్‌బీ కాలనీలోని నెక్సెస్ మాల్ చౌరస్తాలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. కారును తనిఖీ చేసి, రూ.5,50,290 నగదును గుర్తించారు. ఈ నగదుకు సంబంధించిన సరైన పత్రాలు, ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ప్లాట్ విక్రయిస్తామని..

డెవలపర్స్ మోసం

వెంగళరావునగర్, ఏప్రిల్ 22: ప్లాట్ విక్రయిస్తామని నమ్మించి, రూ.29 లక్షలు మోసగించిన ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సినీహీరో మహేశ్ బాబు నటించి, ప్రమోట్ చేసిన సాయి సూర్య డెవలపర్స్ రియల్ ఎస్టేట్ ప్రకటనను చూసిన కేపీహెచ్‌బీ భాగ్యనగర్ కాలనీకి చెందిన ముత్యం ప్రియాంక ఆకర్షితురాలయ్యారు. 2021లో వెంగళరావునగర్ కాలనీలోని వారి కార్యాలయానికి వెళ్లి, సాయి సూర్యకు సంబంధించి సంగారెడ్డి జిల్లా నందిగామలో ఉన్న గురుస్తాన్-2 వెంచర్‌లో ప్లాట్ కోసం రూ.29,98,460 చెల్లించారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ చేస్తామని నమ్మించి, మూడేండ్లు గడిచినా రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తున్నారు. ఈ సంస్థ నిర్వాహకులైన సతీశ్ చంద్రగుప్తా నివాసం రాయదుర్గంలోని మైహోం భుజా వద్ద ఉంది. బాధితురాలు సతీశ్‌చంద్ర ఇంటికి వెళ్లి నిలదీశారు. దీంతో సతీశ్ చంద్రగుప్తా, ఆయన భార్య మాలినీ, కుమార్తెలు కె.సింధు, కె.అమూల్య కలిసి అసభ్య పదజాలంతో దూషించారు. అంతేకాకుండా.. తమకు రాజకీయ నాయకులు, పోలీసు ఉన్నతాధికారులతో మంచి సంబంధాలు ఉన్నయి.. మీరు కేసు పెడితే నిమిషాల్లో బయటకు వస్తామని చెబుతూ.. అంతు చూస్తామని బెదిరించారు. ఈ ఘటనపై బాధితురాలు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కొనసాగుతున్న తనిఖీలు

రూ.14.66 కోట్ల నగదు స్వాధీనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.14.66 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.ఆరు కోట్ల 91 లక్షల విలువజేసే ఇతర వస్తువులు, 20,955 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. 210 మందిపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు వివరించారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 433 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించారని, 287 మందిపై ఎఫ్ ఐఆర్‌లు కూడా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 2,922 లైసెన్స్ ఆయుధాలను కూడా డిపాజిట్ చేసినట్లు రోనాల్డ్‌రాస్ తెలిపారు. తాజాగా.. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.3.11 లక్షల నగదు, రూ.23,473 విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

జల్సాల కోసం చోరీలు.. నిందితుడి అరెస్టు

చిక్కడపల్లి, ఏప్రిల్ 22: జల్సాల కోసం దొంగతనాలు చేస్తున్న వ్యక్తితోపాటు అతడి వద్ద నుంచి చోరీ సొత్తును కొనుగోలు చేస్తున్న మరో ఇద్దరిని చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 8.2 తులాల బంగారు ఆభరణాలు, వెండి, ఇత్తడి వస్తువులు, మూడు బైకులను స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించారు. చిక్కడపల్లి పీఎస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ రమేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సీతయ్య వివరాలను వెల్లడించారు. సికింద్రాబాద్ గాంధీ దవాఖాన ఫుట్‌పాత్‌పై ఉంటున్న రాజశేఖర్ (19) కూలీ. జల్సాలకు అలవాటు పడిన ఆయన దొంగతనాలు మొదలుపెట్టాడు. ఫిబ్రవరి 9న ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలోకి ప్రవేశించి, ఐదు పంచలోహ విగ్రహాలు, బంగారు ఆభరణాలు దొంగలించాడు. చిక్కడపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా విగ్రహాలు కొనుగోలు చేసిన ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్దనుంచి విగ్రహాలు స్వాధీనం చేసుకున్నారు. వారిచ్చిన సమాచారంతో ప్రధాన నిందితుడు రాజశేఖర్ కోసం గాలించి, సోమవారం చిక్కడపల్లి మెట్రో స్టేషన్ వద్ద పట్టుకున్నారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో అడ్మిన్ ఎస్సై నాగరాజు, ఎస్సైలు మౌనిక, శశిపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ ఎల్.రమేశ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ సీతయ్య

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 22: స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి పేద రోగులకు సేవ లందించడం అభినందనీయమని ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ అన్నారు. సోమవారం గోదావరి డ్రగ్స్ లిమిటెడ్, రోగి సహాయతా ట్రస్ట్ సంయుక్తాధ్వర్యంలో ఉస్మానియాలో చికిత్స పొందుతున్న పేద రోగుల సౌకర్యార్థం 20 చక్రాల కుర్చీలు, 20 బీపీ ఆపరేటర్లను ప్రతినిధులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. కార్పొరేట్ దవాఖానల్లో ఖరీదైన వైద్యం పొందలేని నిరుపేదలకు తమవంతు సహాయంగా స్వచ్ఛంద సంస్థలు చేయూత నందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వినయ్ సురానా, వీణా జైన్, దిలీప్ మెహతా, గీతా మెహతా, ఉస్మానియా అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, సీఎస్ అడ్మిన్ ఆర్ఎంవో డాక్టర్ శేషాద్రి, డిప్యూటీ సీఎస్ ఆర్ఎంవోలు డాక్టర్ సాయి శోభ, డాక్టర్ బండారి శ్రీనివాసులు, ఆర్ఎంవోలు డాక్టర్ కవిత, డాక్టర్ అనురాధ, డాక్టర్ సుష్మ తది తరులు పాల్గొన్నారు.

ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డా.నాగేందర్‌కు వీల్‌చైర్‌లు, బీపీ ఆపరేటర్‌ను విరాళంగా అందజేస్తున్న గోదావరి డ్రగ్స్ లిమిటెడ్, రోగి సహాయతా ట్రస్ట్ ప్రతినిధులు

స్కూల్ బస్సు ఢీకొని ఒకరి మృతి

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 22: స్కూల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ప్రమాదం సోమవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. మల్కారం గ్రామానికి చెందిన కృష్ణయ్య (55) అదే గ్రామం వద్ద రోడ్డు దాటుతుండగా.. శంషాబాద్ నుంచి షాబాద్ వైపు వెళ్తున్న బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌కు చెందిన బస్సు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు వెంటనే శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

వ్యక్తి మృతికి కారణమైన పాఠశాల బస్సు

అపార్ట్‌మెంట్‌లో ప్రమాదం

మొదటి ఫ్లోర్ నుంచి పడిన బాలుడికి గాయాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 22: అపార్ట్‌మెంట్‌లోని మొదటి ఫ్లోర్ లోకి వెళ్లి ఆడుకుంటూ ప్రమాదవశాత్తు సెల్లార్‌లో పడిపోయిన బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేటలోని అపర్ణ ఒన్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసముంటున్న సిద్ధార్థ చక్రవర్తి కుమారుడు ఐదేండ్ల యుద్ధవ్ చక్రవర్తి పక్కనున్న వంశీరామ్ వెస్ట్‌వుడ్‌లోని ఫ్లాట్ నం.112లో ఉంటున్న తాత ఫ్లాట్‌కు వెళ్లాడు. అక్కడ ఆడుకుంటున్న క్రమంలో అదుపుతప్పి మొదటి అంతస్తు పైనుంచి సెల్లార్‌లో పడిపోయాడు. దీంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. బిల్డర్ సరైన రక్షణ ఏర్పాట్లు చేయకపోవడం వల్లే తన కుమారుడు ప్రమాదానికి గురయ్యాడంటూ బాలుడి తండ్రి సిద్ధార్థ చక్రవర్తి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 336 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సంపులో పడి ఇంజినీర్ మృతి

హాస్టల్ యజమానిపై కేసు నమోదు

కొండాపూర్, ఏప్రిల్ 22 : తాగునీటి సంపులో ప్రమాదవశాత్తు పడిపోయిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి చెందాడు. ఈ ఘటన రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. అంజయ్యనగర్ కాకతీయ హాస్పిటల్ సమీపంలోని షణ్ముఖ్ హాస్టల్‌లో నివాసం ఉంటున్న షేక్ అక్మల్ సూఫియాన్ (25) సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఆదివారం ఉదయం టిఫిన్ తెచ్చుకునేందుకు హాస్టల్ నుంచి బయటకు వెళ్లిన అతడు.. తిరిగి వస్తున్న క్రమంలో భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న మంచినీటి సంపు మూత తెరచి ఉండడాన్ని గమనించకుండా ముందుకు కదిలాడు. దీంతో ఒక్కసారిగా సంపులో పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందాడు. ఈ ప్రమాదం అక్కడున్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది. ఈ మేరకు హాస్టల్ యజమాని మధుసూదన్‌రెడ్డిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కిచెన్ గ్రిల్స్‌లోంచి ప్రవేశించి.. చోరీ

బంజారాహిల్స్, ఏప్రిల్ 22: తాళం వేసి ఉన్న ఇంట్లోకి ప్రవేశించి, ఆభరణాలు చోరీ చేసిన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఫిలింనగర్‌లోని డైమెండ్ హిల్స్‌లో నివాసముంటున్న మహ్మద్ ఖలీముల్లా ఈనెల 13న కుటుంబ సభ్యులతో కలిసి బాలాపూర్ బస్తీలో ఉంటున్న తల్లి ఇంటికి వెళ్లారు. ఆదివారం రాత్రి తిరిగి వచ్చేసరికి కిచెన్ గ్రిల్స్ పగులగొట్టి కనిపించాయి. దీంతో ఆందోళనకు గురైన ఖలీముల్లా కుటుంబసభ్యులు లోనికి వెళ్లి చూడగా.. అల్మారాలోని ఆభరణాలు కనిపించలేదు. 8 తులాల బంగారు నెక్లెస్‌తో పాటు గొలుసులు, ఉంగరాలు, చెవికమ్మలు.. మొత్తం సుమారు 15 తులాల బంగారం చోరీకి గురైనట్లు బాధితుడు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు కిచెన్ గ్రిల్స్ తొలిగించి ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడి ఉంటారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు..

సుల్తాన్‌బజార్,ఏప్రిల్ 22: శ్రీ రామ నవమిని పురస్కరించుకొని నిర్వహించిన శోభాయాత్రను సమయానికి మించి కొనసాగించిన తీరుపై ఎమ్మెల్యే రాజాసింగ్‌పై సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి కథనం ప్రకారం.. శ్రీరామ నవమి సందర్భంగా ఈనెల 17న ఎమ్మెల్యే రాజాసింగ్ ధూల్‌పేట నుంచి సుల్తాన్‌బజార్ హనుమాన్ వ్యాయామశాల వరకు విశాల్ శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు రాత్రి 10 గంటల వరకే అనుమతి ఉన్నదని, రాత్రి 11.15గంటల వరకు కార్యక్రమాలను నిర్వహించడంతో ఎమ్మెల్యే రాజాసింగ్, బీజేపీ నాయకులు శైలేందర్, ఇతర నాయకులపై ఎస్ఐ మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

రౌడీషీటర్ హత్యకు కుట్ర..

భగ్నం చేసిన పోలీసులు..

చాంద్రాయణగుట్ట,ఏప్రిల్ 22: రౌడీషీటర్‌ను హత్య చేసేందుకు యత్నిస్తున్న నిందితుడిని బహదూర్‌పురా పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి ఓ కత్తి స్వాధీనం చేసుకున్నారు. దక్షిణ మండలం డీసీపీ పి.సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ అలీ(24) మెకానిక్. కొన్నాళ్ల కిందట జహనుమా వద్ద జరిగిన హత్య కేసులో నిందితుడు. మైలార్‌దేవ్‌పల్లికి చెందిన సయీఫ్ అలీ అనే రౌడీషీటర్‌తో మహ్మద్ అలీకి పరిచయం ఉన్నది. వీరిద్దరు కలిసి కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్‌గా ఉన్న మహ్మద్ ఇస్మాయిల్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. రంజాన్ పండుగ రోజు మహ్మద్ అలీ కత్తిని కొనుగోలు చేశాడు. అయితే, విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మహ్మద్ అలీని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

అసద్‌పై మాధవీలత ఫిర్యాదు

అబిడ్స్, ఏప్రిల్ 22: భారత దేశంలోని కోట్లాది జనం గోవును గోమాతగా భావిస్తారని, హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా బీఫ్ దుకాణానికి వెళ్లి కోస్తూ ఉండండని మజ్లిస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ ప్రచారం చేయడం పట్ల హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవీలత ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. పార్టీ ప్రచారం చేసే సమయంలో ఓట్లు అడగాలే తప్ప.. ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించరాదని పేర్కొన్నారు.

హైదరాబాద్ మజ్లిస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీపై ఫిర్యాదు చేస్తున్న బీజేపీ అభ్యర్థి మాధవీలత

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: చార్‌దామ్ యాత్ర 26 మే, దోదామ్ యాత్ర 10 మే, అమర్‌నాథ్ + నవదేవి యాత్ర 2 జులై, అమరనాథ్ + వైష్ణవి 7 జులై, ముక్తినాథ్ యాత్ర 11 జూన్ @ 9908844377. NT-311980

★29/4, 5/5 రామేశ్వరం, అరుణాచలం 22 యా॥ *18/5, 8 జ్యోతి, 4 ద్వారకలు, సముద్రంలో శివ లింగాలు. *26/6 చార్‌ధామ్ బద్రీ, కేదార్ 14రో॥ *7/9 కాశి, నేపాల్, ముక్తినాథ్ *25/1/2025 గిరిజాదేవి, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. భాస్కరరావు 9848486847 NT-327893

PLOT FOR SALE

★న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్సెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్ర: 9666695886. NT-327994

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

HOUSE FOR SALE

★G+1 Independent House 110 Sq.Yds, G+2 BHK, 1st Floor 3 Rental Portion @ Subash Nagar, Jeedmetla, Suchitra. Cont: 6300279640. NT-311894

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★Drivers, Ayahs, Sisters, DMOs, Gynec, Specialists Sreedhar Kidney ivf Polyclinics, Mehidipatnam Gachibowli. Ph: 9000031893, 9059343005, 9848030473 NT-311893